TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 244 | శనివారం 10-05-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5




## ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నా..

### భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ CM రేవంత్ కీలక పిలుపు

» CM రేవంత్ రెడ్డి జాతీయ రక్షణ నిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు.

» సైనికుల సేవలకు సంఘీభావంగా ప్రతి భారతీయుడిని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్:
భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ తెలంగాణ CM రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా స్ఫూర్తిదాయక చర్యకు శ్రీకారం చుట్టారు. భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి కి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు."మన దేశ ధీర సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు, మన సరిహద్దులను, ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అందిస్తున్న అసమాన సేవలకు చిన్న సహకారంగా, ఒక భారతీయుడిగా నేను నా ఒక నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందిస్తున్నాను. ఈ పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని నా సహచరులు, పార్టీ నాయకులతో పాటు ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నాను. మన సాయుధ దళాలకు అండగా నిలుద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

నాంపల్లి:
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోగా ప్రెస్ అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇవాళ నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులకు, వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతస్తామన్నారు. విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు చేస్తామన్నారు.

2 లో







## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

» గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

» తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట

» ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

» రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

» ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు

» మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

హైదరాబాద్,మే9:
మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది.

మిగతాద్ది 2 లో



## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్:
శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు అధికారులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఇది ఫేక్ బెదిరింపు ఈ- మెయిలా ఎక్కడి నుంచి వచ్చింది ఎవరు పెట్టారనే కోణంలోనూ అధికారులు విచారణ చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు.



## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

» జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం » ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన » స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం » ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం,మే9
ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబందు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు.

మిగతాద్ది 2 లో



## పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్:
పాక్ పతనానికి చివరి అంచులో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భద్రతా బలగాలు లాహోర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేశాయని, పాక్ భూభాగంలోకి వెళ్లకుండానే 100 కిలోమీటర్ల దూరం నుంచే రాఫెల్ యుద్ధ విమానం లక్ష్యాలను పేల్చేసిందని తెలిపారు. రాఫెల్ ను కూల్చేశామని పాక్ అసత్య ప్రచారం చేస్తోందని అన్నారు. తనకున్న సమాచారం ప్రకారం.. పెద్ద పెద్ద గుండ్ల లాంటి సామర్థ్యం ఉన్న బాంబులతో కాల్పులు జరిపి అమాయకులపై దాడి చేసిందని అన్నారు. కానీ ఇండియా భూభాగం నుండే దాడి చేసి డైరెక్ట్ హిట్టింగ్ లో సక్సెస్ అయ్యిందని చెప్పారు.ఈ సందర్భంగా సైన్యంలో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు మంత్రి ఉత్తమ్.

2 లో

## ఇండియన్ ఆర్మీకి రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తా

### నటుడు విజయ్ దేవరకొండ ప్రకటన

హైదరాబాద్,మే9
శత్రుదేశం పాకిస్థాన్ పై భారత్ సాగిస్తున్న యుద్ధానికి దేశమంతా మద్దతు పలుకుతోంది. ఇలాంటి టైమ్ లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఇండియన్ ఆర్మీకి మద్దతు తెలిపాడు. మొదటి నుంచి ఇండియన్ ఆర్మీ మీద ఎప్పటికప్పుడ పోస్టులు పెడుతూ మద్దతు తెలుపుతున్నాడు విజయ్. మొన్న ఆపరేషన్ సింధూర్ పై కూడా ప్రశంసలు కురిపించాడు. కానీ పాక్ చేస్తున్న దొంగ దాడులను మన ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుంటుంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీకి సెలబ్రిటీలు, ప్రముఖులు మద్దతు చెబుతున్నారు. తాజాగా రౌడీ స్టార్ ఓ కీలక ప్రకటన చేశాడు. దేశం కోసం త్యాగాలు చేస్తున్న ఇండియన్ ఆర్మీకి తన రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తానని ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ ప్రకటనను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. విజయ్ ప్రస్తుతం కింగడమ్ సినిమా పనుల్లో బిజీగా ఉంటు-న్నాడు. అలాగే విజయ్ సాంకృత్యన్ తో ఓ సినిమా చేస్తున్నాడు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

» త్రివిధ దళాలతో ప్రధాని భేటీ » గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా » తోణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ




మిగతాది 2లో



న్యూఢిల్లీ,మే9
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

# సంపాదకీయం

## జనగణన హోం ఆధ్వర్యంలో ఎందుకు




జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అభినందించాలి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జాతీయ భద్రత వ్యవహారాలలో తల మునకలై ఉండి కూడా కులగణనపై నిర్ణయం తీసుకోవడం ప్రధానమంత్రి విలక్షణ నాయకత్వ శైలికి ఒక తార్కాణం. జమిలి ఎన్నికల (లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం) విషయంలో వలే కాకుండా కులగణనపై అనూహ్య నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం. ఈ నిర్ణయం ద్వారా, కులగణనపై భారతీయ జనతా పార్టీ వైఖరిలో ఒక సమూల మార్పు సంభవించినట్టు స్పష్టమయింది. బ్రిటిష్ వలసపాలకులు 1872లో జనాభా లెక్కల సేకరణను ప్రారంభించిన నాటి నుంచి అందులో భాగంగా కుల జన గణన కూడా చేస్తూవచ్చారు. ఈ ఆనవాయితీ 1931 దాకా కొనసాగింది. ఆ తరువాత కులగణన ప్రక్రియ నిలిచిపోయింది. స్వతంత్ర భారతదేశంలో కూడా దానిని చేపట్టలేదు. ఇంచుమించు ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టడం ఇదే మొదటిసారి. స్వపరిపాలనలో భారతీయ సమాజంలో పెనుమార్పులు సంభవించిన నేపథ్యంలో కులగణన అవసరమూ, ప్రాధాన్యమూ సంతరించుకుంది. ఇది ఎట్టకేలకు ఒక నిర్దిష్ట రూపం పొందనున్నది. చరిత్ర ముందుకు నడుస్తూనే ఉంటుంది కదా. జనాభా లెక్కల సేకరణ, కులగణన చాలా బృహత్ కార్యాలు. అంతేకాదు అవి బృహత్ బాధ్యతలు కూడా. అందునా ఏక కాలంలో నిర్వహిస్తున్నందున అవి పారదర్శకంగా జరగాలి. అది వాస్తవం కావాలంటే ఆ ప్రక్రియల నిర్వహణ వృత్తి నైపుణ్యంతో జరగవలసి ఉంటుంది. మరి ఈ కార్యనిర్వహణ ఏ మేరకు వృత్తి నిబద్ధతతో జరుగుతుందనే విషయమై సూచనలు స్పష్టంగా లేవు. 'ప్రభుత్వ సంక్షేమ ఎజెండాలో భాగంగా కులగణన' నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం ప్రకటించినందున అనుమానాలకు తావివ్వని రీతిలో ఆ ప్రక్రియను పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణ, అందులో భాగంగా కులాలవారీ జనగణన ప్రక్రియలో ఆ పారదర్శకత ఎటువంటి మినహాయింపులు లేకుండా కన్పించి తీరాలి. దీక్షా దక్షతలు దండిగా ఉన్న నాయకుడుగా ప్రజల గౌరవాదరాలు పొందుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనాభా లెక్కల సేకరణ విషయంలో ఒక సాహసోపేత నిర్ణయం తీసుకోవడం సముచితంగా ఉంటుంది. జనాభా లెక్కల సేకరణ బాధ్యతను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ విధుల నుంచి విడదీయాలి. ఇది కాలానుగుణ్యమైన మార్పుగా అర్థం చేసుకుని ప్రధాని మోదీ తన విలక్షణ రీతిలో నిర్ణయం తీసుకోవాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే జనాభా లెక్కల సేకరణ, అందులో భాగంగా కులగణనను హెూం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కాకుండా స్వతంత్రంగా, వృత్తి నిపుణుల ఆధ్వర్యంలో జరిగేలా విధాన నిర్ణయం తీసుకోవాలి. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ లేదా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్స్ ఇత్యాది అకడమిక్, పరిశోధనా సంస్థల ఆధ్వర్యంలో జనాభా గణన, కులగణన జరగాలి. 2021లోనే నిర్వహించాల్సిన ప్రక్రియను నాలుగు సంవత్సరాలకు పైగా వాయిదా వేయడంపై విమర్శలు వెల్లువెత్తిన దృష్ట్యా జనాభా గణన నిర్వహణకు ఒక స్వతంత్ర సలహామండలిని ప్రధానమంత్రి ఏర్పాటు చేయాలి. ఒక ప్రభుత్వ విభాగం ఆధ్వర్యంలో జనాభా లెక్కల సేకరణను నిర్వహించాల్సిన అవసరమేమీ లేదు. సెన్సస్ డైరెక్టరేట్ ఇన్ని దశాబ్దాలుగా హెూం మంత్రిత్వ శాఖలో భాగంగా ఎందుకు ఉండి పోయిందన్నది ఒక అంతుపట్టని విషయమే. ఆసేతు హిమాచలం సమస్త ప్రజల గౌరవాదరాలు నిండుగా పొందుతున్న ప్రధానమంత్రి జనాభా లెక్కల సేకరణ కార్యకలాపాలను ప్రభుత్వ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యం నుంచి పూర్తిగా తొలగించాలి. అయితే ప్రతిపాదిత సలహా మండలిలో ఆయా మంత్రిత్వశాఖలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలి. జనగణన, కులగణనకు అవసరమైన నిధులను కేటాయించి, ఆ బాధ్యతల నిర్వహణను 'స్పేస్ కమిషన్' తరహా స్వతంత్ర సంస్థకు వదిలివేయాలి. సదరు సంస్థ షెడ్యూలు ప్రకారం ఆ బాధ్యతల నిర్వహణను ప్రారంభించి ముగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు, సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలి. ఇలా జరిగినప్పుడే జనాభా గణన, కులగణన విశ్వసనీయతను సాధించుకుంటాయి. ఏ సంకల్పంతో వాటిని నిర్వహించడం జరిగిందో అది నెరవేరుతుంది. 2026 జనాభా లెక్కల సేకరణ వర్తమాన భారతదేశ ప్రస్థానంలో చరిత్రాత్మక ప్రాముఖ్యమున్న సంఘటనగా నిలిచిపోతుంది.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి

పేదలకు అండగా నిలిచేది బీఆర్‌ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్‌ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

# పేరంటాలు కోరిక తీర్చిన పవన్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ- సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారిటీతో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

మొదటిపేజీ తరువాయి

జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్‌డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదన్నారు. తమ ప్రాణాలను లెక్క చేయకుండా జర్నలిస్టులు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

### నకిరేకల్‌లో భారత్ ఆర్మీకి మద్దతుగా ర్యాలీ

నల్గొండ జిల్లా నకిరేకల్‌లో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు . ఈ మేరకు విద్యార్థులు, పోలీసులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీలు నెలికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తదిరులు పాల్గొన్నారు.

# పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది

మొదటిపేజీ తరువాయి

మిగ్ 21 , మిగ్ 23 ఫైటర్ జెట్ పైలెట్ గా పని చేశానని అన్నారు. శబ్దానికంటే రెండున్నర రెట్ల వేగంతో మిగ్ జెట్ లు దూసుకుపోతాయని, స్పీడ్ పెరిగే కొద్దీ వింగ్స్ వెనక్కు వెళ్తాయని తెలిపారు. రన్నింగ్ లో స్పీడ్ పెరిగే కొద్దీ రాకెట్ షేప్ లో మిగ్ మిషన్ కనిపిస్తుందని చెప్పారు. భారత్ సైనిక సామర్థ్యంతో పోల్చితే పాక్ ఎక్కడా తూగలేదని, యుద్ధానికి ఇలాగే కాలు దువ్వితే తీవ్ర నష్టం తప్పదని అన్నారు. అవసరమైతే తాను యుద్ధంలో పాల్గొంటానని ఈ సందర్భంగా చెప్పారు.

### హిందూ ముస్లింల మధ్య విభేదాలు పెంచేందుకే దాడి:

పాక్ కాల్పులు జరిపిన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు పని చేశానని అన్నారు ఉత్తమ్. ఉగ్రవాదులు చర్య అమానవియమని మండిపడ్డారు. ఇంట్లో చొరబడి దాడులు చేసిన పాక్ కు బుద్ధిచెప్పడం తప్పనిసరి చర్య అని అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందూ ముస్లిం మధ్య విభేదాలు పెంచాలని ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. పహల్గాం దాడి పాక్ ప్రేరేపిత చర్య అని చెప్పిన మంత్రి.. పాకిస్తాన్ TRF కు మద్దతు పలుకుతూ ఉగ్రవాదులను పోషిస్తోందని అన్నారు.

### పాక్ ఆర్థికంగా కూలిపోయే పరిస్థితి:

పాక్ తయారు చేసుకున్న ఉగ్రవాదంతో వారే ఇబ్బంది పడుతున్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు. అంతర్గత కలహాలతో అభివృద్ధి కుదేలైందని, పాక్ ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితిలో ఉందని అన్నారు. పాకిస్తాన్ జమ్మూపైన అటాక్ చేసిందని, పూంఛ్ ఉరి లో కాల్పులకు పాల్పడ్డారని చెప్పారు. గురువారం (మే 8) దాడుల్లో ఇండియన్ ఆర్మీ ముగ్గురు పాక్ పైలెట్లను కూల్చేశారని, ఒకరు ఇండియాకు చిక్కినట్లు చెప్పారు.

# నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**● రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీధీ వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి



చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు.

రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు.

రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లా కేంద్రం లో ఒక విద్యుత్ సామాగ్రి స్టోర్ .....

**● ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు**

ఐదేండ్ల విద్యుత్ కార్యాచరణ ప్రణాళికల నివేదికల పరిశీలనప్రతి జిల్లా కేంద్రం లో ఒక విద్యుత్ సామాగ్రి స్టోర్ ఏర్పాటుకు ఆదేశాలు

౼2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్లకు చేరుతుందని అంచనా

౼2030 నాటికి 511 కు చేరనున్న EHT సబ్ స్టేషన్లు 4031 కు 33/11 కేవీ సబ్ స్టేషన్లు

౼రాష్ట్రము లో 23 సోలరైజ్డ్ మోడల్ గ్రామాలు మరియు రెండు సోలరైజ్డ్ మోడల్ మండలాలు

రాష్ట్రంలో పెరుగుతున్న భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం గా రానున్న ఐదు సంవత్సరాలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించాల్సిందిగా గతంలో తెలంగాణ విద్యుత్ సంస్థల యాజమాన్యాలను గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఆదేశించడం జరిగింది.

ఈ కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించి ఈ రోజు శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ సంస్థల యాజమాన్యాలతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, విద్యుత్ సంస్థల సీఎండీలు రానున్న ఐదు సంవత్సరాల్లో నమోదయ్యే డిమాండ్ అంచనాలు, దానికి తగ్గట్టు గా సంస్థలు చేపట్టబోతున్న కార్యాచరణపై నివేదికలు ప్రవేశబెట్టారు.

ముందుగా, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ గారు జెన్ కో, ట్రాన్స్ కో, ఉత్తర & దక్షిణ పంపిణి సంస్థల, రెడ్ కో ల ప్రస్తుత పరిస్థితిని నివేదించారు.01.05.2025 నాటికి ప్రస్తుత కెపాసిటీ 20883 మెగావాట్లు, మొత్తం కాంట్రాక్ట్ కెపాసిటీ తో కలిపి 26183 మెగా వాట్లుగా ఉన్నదన్నారు. ఆర్థిక సంవత్సరం 2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్లకు చేరిద్దని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనా వేసిందన్నారు. ఈ డిమాండ్ ను ఎదుర్కొనేందుకు గాను సింగరేణి, NTPC, జెన్ కో వంటి విద్యుత్ ఉత్పాదన సంస్థలు తీసుకుంటున్న చర్యలను నివేదించారు.

ట్రాన్స్ కో చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, ఐఏఎస్ గారు... 2024 లో నమోదయిన గరిష్ట విద్యుత్ డిమాండ్ తో పోల్చుకుంటే ఈ ఏడాది గరిష్ట డిమాండ్ లో 9.8 శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక డిమాండ్ 16877 మెగావాట్లకు చేరుకుంటుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (CEA) వారు అంచనా వేశారు, కానీ వాస్తవంలో గరిష్ట డిమాండ్ 17162 మెగావాట్లుగా రికార్డు అయ్యిందన్నారు. ప్రస్తుతం తమ ట్రాన్స్ఫర్మేషన్ కెపాసిటీ 41954 MVA గా ఉన్నదన్నారు. డిసెంబర్ 2023 – మే 2025 లో 3158 MVA కెపాసిటీ జోడించామన్నారు. ప్రస్తుతం 389 గా వున్న EHT సబ్ స్టేషన్ల ను 2030 నాటికి అదనంగా 122 నిర్మించడం ద్వారా 511 కు పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ గారు.... సంస్థ పరిధిలో గతేడాది 9862 మెగావాట్లుగా వున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది 10.48 శాతం పెరుగుదలతో 11017 మెగావాట్లకు పెరిగిందన్నారు. ఈ ఏడాది 10 వేల మెగావాట్ల మైలురాయిని సునాయాసనంగా ఛేదించామన్నారు. తెలంగాణ రాష్ట్రములోనే బహుళ జాతి సంస్థలకు గమ్యస్థానంగా నున్న సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ గతేడాదితో పోల్చుకుంటే 33.69 శాతం పెరిగిందన్నారు. సంస్థ పరిధిలో గత ఏడాది లో జరిగిన విద్యుత్ వినియోగాన్ని బట్టి, ఆ ప్రాంతాలను నాలుగు కాటగిరీలుగా విభజించమన్నారు. ఐదేండ్ల కార్యాచరణ కు సంబంధించి నూతనంగా 5330 MVA కెపాసిటీ కలిగిన 410 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు.

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ రెడ్డి, ఐఏఎస్ గారు.... సంస్థ పరిధిలో గతేడాది 5816 మెగావాట్లుగా వున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది 6281 మెగావాట్లకు పెరిగిందన్నారు. మంచిర్యాల జిల్లాలో అత్యధికంగా గరిష్ట డిమాండ్ 24.64 శాతం పెరిగిందన్నారు. తమ సంస్థ పరిధిలో కూడా డిమాండ్ పెరుగుతున్న ప్రాంతాలను మూడు కేటగిరీలుగా విభజించమన్నారు. ఐదేండ్ల కార్యాచరణ కు సంబంధించి నూతనంగా 1710 MVA కెపాసిటీ కలిగిన 342 సబ్ స్టేషన్ల నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు.

రెడ్ కో వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి అనిల గారు ... ప్రస్తుతం తెలంగాణాలో 7913 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్లాంట్లు ఉన్నాయని, 2030 నాటికి 19874 మెగావాట్లకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. దీనికి తోడు తెలంగాణ క్లీన్ & గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా డిస్ట్రిబ్యూటెడ్ రేనేవబుల్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్, జియో థర్మల్, EV ఛార్జర్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి విభాగాల్లో సైతం రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం లో రాష్ట్రంలోని 23 గ్రామాలను మరియు రెండు మండలాలను పూర్తిగా సౌర విద్యుద్దీకరణ మోడల్ గ్రామాలుగా రూపొందించనున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా సోలరైజేషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.

ఐదేండ్ల కార్యాచరణ నివేదికలను నిశితంగా పరిశీలించిన గౌరవ ఉప ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం పలు అంతర్జాతీయ సంస్థలకు ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోంది. ఇటీవల, పలు అంతర్జాతీయ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాస్యూటికల్ మరియు మాన్యుఫాక్చరింగ్ సంస్థలు తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరిస్తున్నాయి. రాష్ట్రము లో అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదితో పోల్చుకుంటే గరిష్ట డిమాండ్ దాదాపు 10 శాతం పెరిగినా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ వుద్యోగులందరూ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందించారు.

భవిష్యత్ తరాలకు సైతం నాణ్యమైన విద్యుత్ సరఫరా నిత్యం అందుబాటులో ఉండేందుకు ఇప్పటి నుండే కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యుత్ సంస్థల కార్యాచరణ విజయవంతంగా పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. దీనికి తోడు ఇప్పటి వరకు కేవలం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మాత్రమే అందుబాటులో వుండే విద్యుత్ సామాగ్రి స్టోర్ లు, నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి జిల్లా కేంద్రంలో ఒక విద్యుత్ స్టోర్ ఏర్పాటు చేయాల్సిందిగా సీఎండీ లను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఐఏఎస్, దక్షిణ డిస్కం సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్, ఉత్తర డిస్కం సీఎండీ వరుణ్ రెడ్డి ఐఏఎస్, ట్రాన్స్ కో జేఎండీ శ్రీనివాస రావు, IRAS (retd.), రెడ్ కో VC & MD శ్రీమతి అనిల, విద్యుత్ సంస్థల ఇంచార్జి డైరెక్టర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గాంధీభవన్,హైదరాబాద్ నుండి యుద్ధానికి సిద్ధం

**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**


భారత్-పాకిస్థాన్ ల మధ్య ఏర్పడిన యుద్ధ వాతావరణంలో తన అవసరమని భావిస్తే యుద్ధంలో పాల్గొనడానికి తాను సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

భారత వైమానిక దళంలో పని చేసిన తాను మిగ్-23 వంటి యుద్ధ విమానాలు నడిపిన ఫైటర్ పైలెట్ గా పనిచేసిన అనుభవం తనకుందని ఆయన తెలిపారు.

అదే అనుభవంతో తాజాగా రెండు దేశాల మధ్యన ఏర్పడ్డ ఉద్రిక్తత వాతావరణంలో తన సేవలు అవసరమనుకుంటే వెనక్కి తగ్గేది లేదని ఆయన సుస్పష్టం చేశారు.

శుక్రవారం సాయంత్రం గాంధీభవన్ లో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో ఆయన పాల్గొన్నారు.

తాను 16 ఏళ్ల వయసులోనే సాయుధ దళాల్లో చేరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.1982 నాటికే మిగ్-21వంటి యుద్ధ విమానాలు నడపడంతో పాటు తరువాత క్రమంలో మిగ్-23 యుద్ధ విమానాలను సమర్థ వంతంగా నడిపినట్లు ఆయన తెలిపారు.



మిగ్-23యుద్ధ విమానం రెండింతల వేగంతో దూసుకు పోయే యుద్ధ విమానంగ ప్రసిద్ధి చెందిందని ఆయన తెలిపారు.

20 ఏళ్ల వయస్సులోనే భద్రతా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఉత్తరప్రదేశ్, శ్రీనగర్, అమృతసర్ వంటి ప్రాంతాల్లో పని చేసినట్లు ఆయన తెలిపారు.

తాజాగా కాశ్మీర్ లో జరిగిన ఘటన పై ఆయన స్పందిస్తూ మతం పేరుతో జరిగే హింసాత్మక చర్యలను సంఘటితంగా ఖండించాలని ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అండతో జరిగిన ఈ ఉగ్రవాద చర్యను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు.

లష్కరే తోయిబాబకు చెందిన గ్రూప్ జరిపిన దుశ్చర్యకు ప్రతిగా భారతదేశానికి ప్రతిస్పందించాల్సిన హక్కు ఉందని ఆయన తేల్చిచెప్పారు.తాజాగా భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలు అందుకు నిదర్శనమన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో రఫెల్ జెట్లు,డ్రోణులు వినియోగించడాన్ని ఆయన సమర్ధించారు.

పాక్ ఆక్రమిత భూభాగాన్ని కాశ్మీర్ లో కలుపు కోవడమే ఈ సమస్యకు ముగింపు అని,ఇది నా వ్యక్తిగత అభిప్రాయమన్నారు.

జమ్మూలో జరిగిన దాడిపై భారత్ స్పందించడాన్ని ఆయన సమర్థిస్తూనే భవిష్యత్ లో ఈ తరహా దాడులు ఉత్పన్నం అయితే పాకిస్థాన్ కు ఏ దేశం సైనిక సహాయం అందించదన్నారు.

యుద్ధమే వస్తే ఏర్పడే పరిస్థితి ఏమిటి అన్న ప్రశ్నకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ పూర్తి స్థాయిలో యుద్ధం వస్తే యుద్ధం లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

## :ప్రపంచ సుందరి 2025 ప్రారంభ ఉత్సవాలు:::

## భాషా సాంస్కృతిక శాఖ

**● సకల కళల ఖజానా, తెలంగాణ!**

**● సర్వ సంస్కృతుల నజరానా, తెలంగాణా!!**

సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా ప్రపంచ సుందరి 2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంలో తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చక్కని కార్యక్రమాలను భాషా సాంస్కృతిక శాఖ రూపొందించి అమలు పరుస్తోంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణా కు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతి ని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటులో ఉండి ఈ కళాకారులు ఎయిర్పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది.

ఇక మే 10వ తారీకున గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. లోక కవి డాక్టర్ అందెశ్రీ గారు రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు శ్రీ కొమాండూరి రామాచారి గారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు.

ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు.

ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టుగొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటుంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి.

ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది.

ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది.

ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.

## శంకర్ గౌడ్ గారి చిత్రపటానికి ఘన నివాళులు



మా రాజకీయ గురువర్యులు తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు కీ శే : శ్రీ కొండకల్ శంకర్ గౌడ్ గారి 56వ జయంతి సందర్భంగా శుక్రవారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శంకర్ గౌడ్ గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, అంజమ్మ, దారుగుపల్లి నరేష్,పెద్దగోని రమేష్ గౌడ్,ఆకుల యాదగిరి, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సచివాలయంలో శాంతి భద్రతలపై మీటింగ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన మొదలైన హై లెవెల్ కమిటీ మీటింగ్ సమావేశానికి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సిఎస్ రామకృష్ణారావు, సీఎవో స్పెషల్ సిఎస్ జయేష్ రంజన్, డిజిపి జితేందర్, పోలీస్ కమిషనర్లు సివి ఆనంద్, అవినాష్ మహంతి, సుధీర్ బాబు హాజరయ్యారు

డిఫెన్స్ మాక్ డ్రిల్ శాంతి భద్రతలు మరియు రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారుఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణకు సంబంధించిన విద్యార్థులు ఆందోళన గురి కాకుండా ఉండడానికి వారికి నిత్యం సమాచారం అందించడానికి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు

## ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారు

**గాంధీభవన్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ ఆపరేషన్ సిందూర్ కు వ్యతిరేకమన్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే దూరదర్శన్ చానల్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖర్గే,ప్రతాప్ సింగ్ ఫొటోలతో ప్రసారం చేశారన్నారు జాతీయ కాంగ్రెస్ పరువునష్టం దావా వేసిందని పాకిస్థాన్ పై భారత్ మొదలు పెట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుంది దేశ వ్యాప్తంగా త్రివిధ దళాలకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశాంఅనితెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి త్రివిధ దళాలతో ర్యాలీ చేశారుపార్టీలకు అతీతంగా త్రివిధ దళాలు తీకునే నిర్ణయానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందిఇప్పటికి 4 సార్లు పాకిస్థాన్ తో మనకు యుద్ధం జరిగిందన్నారు



యుద్ధం జరిగిన మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది1947 జవహర్ లాల్ ప్రధాన మంత్రి గా నెహ్రు ఉన్నాడని1971 బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం కోసంఈస్ట్ పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు యుద్ధం జరిగింది1999 వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగుందికాంగ్రెస్ అన్ని విధాలుగా సహకరించిందన్నారుసోఫియా ఖురేషి,యువీక సింగ్ ఇద్దరు మహిళలు యుద్ధంలో పాల్గొన్నారుఇద్దరు మహిళలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ ను ఎటాక్ చేయడం దేశం గర్విస్తుంది ఏప్రిల్ 25న IMF 7బిలియన్ డాలర్ల లోన్ సాంక్షన్ చేయాలని చుస్తే ,పాకిస్థాన్ IMF తో ఉగ్ర చర్యలకు పడుతుందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ అలర్ట్ చేసారు.. కాంగ్రెస్ ఎప్పుడు యుద్ధం సమయంలో ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుందన్నారు

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి సీనియర్ నేత అచ్యుత్ రెడ్డి






- విడవలూరులో వైసిపి భూస్థాపితం అయిపోయింది.
- చంద్రబాబు నాయుడు విధానాల పట్ల ఆకర్షితులై టిడిపికి జై కొడుతున్నారు.
- విభేదాలు పక్కన పెట్టి గ్రామాభివృద్ధి కోసం పాటు పడండి.
- వైసిపి నేతలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

విడవలూరు మండలంలో వైసిపి ఖాళీ అయింది. వైసిపి జిల్లా రైతు సంఘ అధ్యక్షులు పూండ్ల అచ్యుత్ రెడ్డి ఆ పార్టీ వీడి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. విడవలూరు, రామతీర్థం, గాజులదిన్నె, రామచంద్రాపురం, రామతీర్థం, వావిళ్ళ, దండిగుంట, దంపూరు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా దంపూరు సర్పంచ్ ఇనగంటి సురేందర్ రెడ్డి, దండిగుంట సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ, విడవలూరు సర్పంచ్ యాటగిరి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ కొమ్మిరెడ్డి మురళి రెడ్డి, చౌకిచర్ల మాజీ సర్పంచ్ అళగిరి వినోద్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏనేటి ప్రసాద్, రామతీర్థం ఆలయ మాజీ ఛైర్మెన్ నాటూరు చంద్రయ్య, అలగానిపాడు ఎంపిటిసి చింతాడి జగన్మోహన్, మాజీ ఉప సర్పంచ్ పొన్నం సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ, వీరారెడ్డి పల్లి ఉప సర్పంచ్, గౌడ సంఘం అధ్యక్షులు కోసూరు రవిలతో పాటు విడవలూరు మండల వైసిపి సీనియర్ నాయకులు నిమ్మల రవీంద్ర, మౌలాలి, పొన్నపూడి తాతారావు, కాటం శీనయ్య, ఆవుల సుధీర్, కంది మునిస్వామి, కంది వేణు చేబ్రోలు జనార్దన్ తదితర నాయకులను పేరు పేరునా స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పసుపు కండువాలు కప్పి టిడిపిలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇది వ్యక్తులకు సంబంధించిన మార్పు కాదని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మాత్రమే ఈ రాష్ట్రం బాగు పడుతుందన్న ప్రజలలో వస్తున్న మార్పుకు సంకేతమన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల ఆకాంక్షలను, యువత ఆశలను, మహిళల సాధికారతను, రైతుల సంక్షేమాన్ని కాపాడే పార్టీగా ఆమె అభివర్ణించారు. విభేదాలకు తావు లేకుండా అభివృద్ధి అన్న ఏకైక లక్ష్యంతో పనిచేసి పెట్టి గ్రామాభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ సందర్భంగా అభివృద్ధే టిడిపి నినాదం, సంక్షేమమే చంద్రబాబు నాయుడు విధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

**వేమిరెడ్డి దంపతుల అభివృద్ధి, సేవాకార్యక్రమాలకు ఆకర్షితులమై టిడిపిలో చేరాం**

అనంతరం వైసిపి నాయకులు పూండ్ల అచ్యుత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు చేస్తున్న అభివృద్ధి, పార్టీలకతీతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై టిడిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన మాట మీద నమ్మకంతో వైసిపి వీడి టిడిపిలోకి వచ్చిన తన అనుచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధులు పై అవగాహన




డ్రై డే ఫ్రై డే సందర్భంగా కొడవలూరు పీ హెచ్ సి పరిధిలోని నార్త్ రాజుపాలెంలో నెల్లూరు జిల్లాఅసిస్టెంట్ మలేరియా అధికారి నాగార్జున రావు పాల్గొని కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఫ్రై డే డ్రై డే అవశ్యకత మరియు వెక్టార్ కంట్రోల్ మరియు హైజీన్ ఆప్లో కొత్త ఇష్యూ ప్రతివారంలో సోమ లేదా మంగళ వారాలలో రైస్ చేయాలని తెల్పుట జరిగింది. వర్షములు పడినపుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెందుతూ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్నందున లార్వా సర్వే ఖచ్చితంగా నాణ్యతతో చేయాలని కోరారు. తర్వాత ప్రైమరీ హెల్త్ క్లినిక్ ల్యాబ్ కు రక్తపూతలు సకాలంలో ఇవ్వాలని చెప్పారు.,కోవూరు ఏస్ సి ఓ నాగరాజు, ఆరోగ్య సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైను కాలువల పూడికతీతకు అడ్డంకిగా నిర్మాణాలు చేపట్టవద్దు

**నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్**




నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువలను ఆక్రమిస్తూ సమీప గృహాల వారు ఏలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా ఉంటే ఇంటికి సంబంధించిన మెట్లు, ర్యాంపులు, తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8వ డివిజన్ సి.ఆర్.పి డొంక, తడికల బజార్, శ్రీరంగరాజపురం, రేబాల వారి వీధి, ఉస్మాన్ సాహెబ్ పేట, అరుంధతి పాలెం, రామచంద్రపురం, కామాటి వారి వీధి, కే.కే నగర్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి. నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ల సూచనల మేరకు సుమారుగా ఒకటిన్నర కోటి రూపాయలతో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న, పెద్ద కాలువల్లో మొత్తం డీసిల్టేషన్ పని మొదలుపెట్టామని తెలిపారు. అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్ ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోతుందని, దోమల శాశ్వత నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు.

చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానాలతో పాటు అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ ను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి పన్ను డిమాండ్ నోటీసులను తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాల వద్ద బిల్డింగ్ ప్లాన్, అనుమతులను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను పరిశీలించారు. తడికల బజారు కూడలిలోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను కమిషనర్ తనిఖీ చేశారు. డివిజన్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పరిశీలించి సిబ్బందికి వివిధ సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిడుముసలి చెన్నకేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





చెన్నకేశవ స్వామి వారి అనుగ్రహంతో నిడుముసలి గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకూరుపేట మండలం నిడుముసలి గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి చెన్నకేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మరియు కుంభాభిషేకం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఆశీర్వచనాలు అందచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో నిర్మించిన ఆలయ ప్రతిష కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వామురాలిని చేసిన నిడుముసలి వాసులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నిడుముసలి శ్రీదేవి భూదేవి చెన్నకేశ్వర స్వామి ఆలయం భవిష్యత్ తరాలకు పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. చెన్నకేశవస్వామి ఆశీస్సులతో నిడుముసలి వాసులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడుముసలి సర్పంచ్ దువ్వూరు పావని రెడ్డి టిడిపి నాయకులు చెంచుకిషోర్ యాదవ్, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి స్థానిక నాయకులు మధుసూదన రెడ్డి, చైర్మన సుధాకర్ రెడ్డి, చైర్మన సురేష్ రెడ్డి, వినీల్ రెడ్డ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను

- భగత్ సింగ్ కాలనీ వాసులతో మంత్రి నారాయణ వెల్లడి





భగత్ సింగ్ కాలనీవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి.. ఇంటి పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ మీద ఒత్తిడి తీసుకొచ్చినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ ఒక్క నిర్ణయంతో 1400 కుటుంబాలలో వెలుగులు నింపినట్లు ఆయన స్పష్టం చేశారు. భగత్ సింగ్ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన తరువాత అయన భగత్ సింగ్ కాలనీలో పర్యటించారు. సందర్భంగా అక్కడ సంబరాలు అంబరాన్ని అంటాయి. అడుగడుగునా మంత్రి పొంగూరు నారాయణకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. గుమ్మడికాయతో దిష్టి తీసి.. థాంక్యూ నారాయణ సార్ అంటూ ప్ల కార్డులు చేతపట్టి జేజేలు పలికారు. భగత్ సింగ్ కాలనీలో డోరు టు డోర్ వెళ్లిన మంత్రి నారాయణ.. శుభవార్తను నిరుపేద ప్రజలకు చెప్పారు. భగత్ సింగ్ కాలనీవాసులను గత ప్రభుత్వం మోసం చేస్తే.. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే వారి సమస్యను పరిష్కరించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అయన వెల్లడించారు.

ప్రజలకు మేలు చేయడమే తనకు వచ్చని.. అబద్ధాలు చెప్పి మోసం చేయడం రాదన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. పేద కుటుంబంలో పుట్టిన తనకు చదువుతోపాటు తల్లిదండ్రులు సంస్కారాన్ని నేర్పారని, పేదల కష్టాలు వారి అవసరాలు తనకు తెలుసన్నారు. 2014 -19 సమయంలో 5200 కోట్ల రూపాయలతో నెల్లూరు సిటీని అభివృద్ధి చేస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసం భగత్ సింగ్ కాలనీ వాసులకు వైసీపీ దొంగ పట్టాలి ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోను కోసం వెళ్తే పట్టాలు చల్లవని కాలనీ వాసులకు బ్యాంకర్లు చెప్పారని.. ఆ విషయం ఎన్నికల సమయంలో కాలనీవాసులు తన దృష్టికి తీసుకు వచ్చారని మంత్రి గుర్తు చేశారు. శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని ఆనాడు ఇచ్చిన మాటని ఇప్పుడు నిలబెట్టుకున్నారని.. పార్టీలతో పని లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు నాయుడు కి మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు,కార్పొరేటర్ షఫియా ముజీర్,53,54 క్లస్టర్ ఇంచార్జి జహీర్,ముజీర్, అన్వర్, పెంచలయ్య టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 36 ప్రాంతాల్లో 400 డ్రోన్లతో పాక్ దుశ్చర్య - భారత్

భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత సైన్యం తెలిపింది. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు.

"గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగిన పాకిస్థాన్.. నియంత్రణ రేఖ వెంట ఉల్లంఘనకు పాల్పడుతూ దాడులకు తెగబడింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. పాకిస్థాన్ నుంచి 300 నుంచి 400 డ్రోన్ల వరకు వచ్చాయి. వీటిలో అనేక డ్రోన్లను కూల్చేశాం. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నాం. ఈ దాడుల్లో అనేకమంది గాయపడ్డారు. పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుంది. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాక్ ప్రయత్నిస్తోంది.

పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు మొదలుపెట్టినప్పటికీ.. అక్కడి పౌర విమానాలకు గగనతలాన్ని మూసివేయలేదు. కరాచీ, లాహోర్ మధ్య విమాన సర్వీసులు నడుస్తూనే ఉన్నాయి. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన ఉంటుందని తెలిసీ.. పౌర విమానాలను పాకిస్థాన్ రక్షణ కవచంగా వాడుకుంటోంది. ఇది భారత్-పాక్ మధ్య అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో వెళ్లే విమానాలతోపాటు అక్కడి పౌర విమానాలకు సురక్షితం కాదు. అంతర్జాతీయ విమానాలను దృష్టిలో ఉంచుకొని భారత వాయుసేన పూర్తి సంయమనంగా వ్యవహరించింది" అని రక్షణశాఖ ప్రతినిధులు కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్



## సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

# థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

## శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.

## తెరపైకి క్రేజీ కలయిక!

‘సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రంతో ఈ సంక్రాంతికి ఓ భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు వెంకటేశ్. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంత వరకు ప్రకటించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై స్పష్టత వస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన తన తదుపరి చిత్రం కోసం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేతులు కలపనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర విషయమై ఇరువురి మధ్య కథా చర్చలు పూర్తయ్యాయని.. త్రివిక్రమ్ ప్రస్తుతం పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని తెలిసింది. ఇది ఈ ఏడాది ద్వితీయార్ధంలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశముంది. దీన్ని హారిక అండ్ హాసిని



క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ గతంలో వెంకీ నటించిన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ చిత్రాలకు రచయితగా పని చేశారు. అవి బాక్సాఫీస్ ముందు భారీ విజయాల్ని అందుకున్నాయి. అయితే త్రివిక్రమ్ దర్శకుడిగా మారాక ఇన్నేళ్లకు వెంకటేశ్‌తో కాంబో కుదరడం సినీప్రియుల్లో అంచనాలు పెంచుతోంది.



# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే -టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

## అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది.ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రెగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.

# కృష్ణుడిగా నటించాలనుకుంటున్నా!

మరికొద్ది రోజుల్లో ‘సితారే జమీన్ పర్’తో తెరపైకి రాబోతున్న బాలీవుడ్ అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్.. సందర్భం వచ్చినప్పుడల్లా తన కలల ప్రాజెక్టు మహాభారతం గురించి చెప్తుంటారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. ఇది కష్టమైన కల అని అన్నారు. “మహాభారతం నా కల.. నేను దానికి తెరపై జీవం పోయాలని ఆశిస్తున్నా. కానీ ఇది చాలా కష్టమైన కల. మహాభారతం మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపరచదు. కానీ మీరు మహాభారతాన్ని నిరాశపరచవచ్చు. అందుకే నేను జాగ్రత్తగా అడుగులు వేస్తున్నా” అని తెలిపారు. ఇందులో తనకిష్టమైన ప్రాత గురించి చెప్తూ.. “కృష్ణుడి పాత్ర నన్ను ఎంతో ప్రభావితం చేసింది. ఆ పాత్ర నాకు నిజంగా నచ్చింది. అందుకే కృష్ణుడిగా నటించాలనుకుంటున్నా. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. ఇప్పుడే నేను దీని గురించి పూర్తిగా చెప్పాలనుకోవట్లేద”ని చెప్పుకొచ్చారు.

